కర్నూలు । నంద్యాల
వార్త
7 మార్చి 2023 మంగళవారం పేజీలు 4

# ఫిర్యాదులపై సమాచారాన్ని జిల్లా కార్యాలయానికి అందించాలి

**నంద్యాల క్రైం, మార్చి 6, ప్రభాతవార్త:** ఫిర్యాదుదారులు అందించిన ఫిర్యాదులపై అధికారులు తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు జిల్లా కార్యాలయానికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి పోలీస్ అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేడు జరిగిన స్పందన కార్యక్రమంలో 57 ఫిర్యాదులు అందాయని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదుదారుల నుండి వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో ఉన్న సమస్యలను చట్టపరంగా పరిష్కారం చూపాలని ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని సంబంధిత అధికారులను



అదేశించారు. ఫిర్యాదుల్లో అధికభాగం సివిల్ తగాదాలు, అన్నదమ్ముల మధ్య అస్తితగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు తదితర ఫిర్యాదులు అందాయని ముఖ్యంగా తన పెద్దకుమారుడు ఇంటి నుంచి బయటకు గెంటేసి అన్నం పెట్టకుండా వేదిస్తున్నారని డోన్ పట్టణానికి చెందిన జి గంగిరెడ్డి ఫిర్యాదు చేశారు. అలాగే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పనులు చేయించుకొని కాంట్రాక్టరు పార్వతమ్మ డబ్బులు ఇవ్వడం లేదని ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన గోకారి నారాయణ ఫిర్యాదు చేశారు. రైల్వేలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ. 2.50 లక్షలు కడితే ఉద్యోగం ఇప్పిస్తానని వై హరిప్రసాద్ అనే వ్యక్తి తమను మోసం చేశాడని డోన్‌కు చెందిన విజయభాను ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. ఈఫిర్యాదులన్నింటిని సత్వరమే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ అదేశించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ రామాంజినాయక్ పాల్గొన్నారు.

# పులి పిల్లల కలకలం..!

- పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలో నాలుగు పులి పిల్లలు
- పిల్లల తల్లి ఏమైంది ?
- చుట్టు ప్రక్కల గ్రామాలలో ఆందోళన
- పిల్లల కోసం తల్లి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో








**కొత్తపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలో నాలుగు పులి పిల్లలు కనిపించడంతో పెద్ద కలకలం రేపింది. సోమవారం ఉదయం ఓ యువకుడు బహిర్భూమికి వెళుతుండగా సమీపంలో ముళ్ళ పొదలలో పిల్లల శబ్దాలు రావడంతో వెళ్ళి చూడగా నాలుగు పులి పిల్లలు ఉండడాన్ని చూసి భయంతో పరుగులు తీసి గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. స్తానికులు అందరు వెంటనే అక్కడికి వెళ్ళి తప్పిపోయిన పిల్లల కోసం తల్లి వస్తుందని కొంత సేపు వేచి చూచి రాకపోవడంతో వెంటనే అటవిశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వెంటనే వాటిని ఓ గదిలో వేశారు. విషయం తెలుసుకున్న అటవిశాఖ అధికారులు అక్కడికి చేరుకొని పశు వైద్యుల పర్యవేక్షణలో ఆపిల్లల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి ఆరోగ్యంగా ఒడడంతో వెంటనే వాటిని తల్లి కోసం లభ్యమైన ప్రాంతంలో వదిలి కొంత సేపు వేచి చూచారు. అయితే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో వాటి ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని చల్లని ప్రదేశంలో ఉంచేందుకు వైద్యశాలకు తరలించినట్లుగాశ్రీశైలం ఆర్ఆర్ఓ మోయాద్ హోయాద్ తెలిపారు. అవి ఆదివారం రాత్రి ప్రాంతానికి వచ్చి వుంటాయని ఇక్కడ కుక్కల అరుపులకు, జనాల శబ్దాలకు విని తల్లి పిల్లలు వేరు అయ్యాయన్నారు. వీలు అయినంత తొందరలో తల్లి వద్దకు పిల్లలను చేరుస్తామన్నారు.ఇంతకు పిలి ఏమైందనే, ఎక్కడ ఆనారోగ్యంతో ఉందా మరి ఏదైనా జరిగిందా అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. నెలలోపు ఉన్న తన కూనలను వదిలి పులి ఉండలేదని కొన్ని గంటలు గడిచిన అది రాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుఉతున్నాయి. పులి పిల్లల కోసం ఎప్పుడు వస్తుందో వస్తే మా పరిస్థితి ఎలా ఉంటుందని అత్యంత సమీప గ్రామాలైన చిన్నగుమ్మడాపురం, ముసలిమడుగు గ్రామాల ప్రజలు ఆంధోళన వ్యక్తం చేస్తు అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందోనని పులి పిల్లలను చూచిన స్తానికులు బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారు. వన్య ప్రాణులను సంరక్షించాల్సిన అటవిశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్తానికులు ఆరోపిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఆత్మకూరు సి.ఐ.సుబ్రమణ ం పరిశీలించారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఏర్పాటు చేయండి..

**: జాయింట్ కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి సమీక్ష..**



**కర్నూలు, మార్చి 06, ప్రభాతవార్త :** మార్చి 10 వ తేది లోపల అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఏర్పాటు చేసి నివేదికలు పంపాలని ఉమ్మడి జిల్లాల ఎంపీడీఓలను మరియు మునిసిపల్ కమీషనర్ లను జాయింట్ కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల అంశంపై జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాల ఎంపీడీఓలతో మరియు మునిసిపల్ కమీషనర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రిఫరెన్స్ ఓటింగ్ సిస్టమ్ ప్రకారం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. నంబర్ ఇచ్చేటప్పుడు న్యూమెరిక్ లేదా రోమన్ లో ఇవ్వాలని ఇద్దరి అభ్యర్థులకు 1 అనే నెంబర్ ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన ఖిహౌ టూ ఓట్‌ఖి అనే అంశంపై జడ్పిటీసీ,ఎంపీటీసీ మరియు కౌన్సిలర్లతో అవగాహన సదస్సు నిర్వహించి అందుకు సంబంధించిన అక్నాలెడ్జ్మెంట్ కూడా ఆ రోజు సాయంత్రమే మాకు పంపించాలని ఉమ్మడి జిల్లాల ఎంపీడీఓలకు మరియు మునిసిపల్ కమీషనర్ లకు జాయింట్ కలెక్టర్ తెలిపారు. పోలింగ్ బూత్ లోకి ఓటర్లు వారి సొంత పెన్ లు తీసుకొని వెళ్లకూడదని ఓట్ మార్క్ చేయడానికి వైలెట్ పెన్ మార్కర్ పోలింగ్ బూత్ లోనే అందుబాటులో ఉంటుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 1178 ఓటర్లకు గాను 187 మంది నిరక్షరాసులు ఉన్నారని నిరక్షరాస్యులు ఓట్ వేయడానికి వారి కుటుంబం నుండి అసిస్టెంట్ గా ఒక్కరిని పిల్చుకొని రావొచ్చని, ఎవ్వరైతే అసిస్టెంట్ గా వస్తారో వారు సంబంధిత ఓటర్ తో ఈ నెల 10 వ తేదీన కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి ఛాంబర్ కి వచ్చి అందుకు సంబంధించిన అప్లికేషన్ తీసుకొని అప్లికేషన్ పూరించి ఫోటో మరియు 18 ఏళ్లు నిండిన ప్రూఫ్ అప్లికేషన్ తో పాటు ఇచ్చి అప్రూవల్ తీసుకోవాలని ఈ అంశాన్ని నిరక్షరాసులతో ఈ నెల 8 వ తేదీన సమావేశం నిర్వహించాలని ఉమ్మడి జిల్లాల ఎంపీడీఓలకు మరియు మునిసిపల్ కమీషనర్ లకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ట్రైనీ ఆర్డీవో లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో తెలుగుదేశం పార్టీ.. నాయకులు విస్తృత ప్రచారం



**నందికొట్కూరు, మార్చి 6, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో తెలుగదేశం పార్టీ నాయకులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ని గెలిపించాలని నంద్యాల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ వేదవ్యాస్, దేవర మురళీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సాయిరాం కాలేజి, విజయవాణి, నవనందిలో పట్టభద్రులను కలిసి రాయలసీమ సమస్యలపై గళం విప్పే నాయకుడు రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టి.డి.పి. అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, నాయకులు జాకీర్‌హుశ్శేన్, ఐటిడిపి మొరుజావలి, తెలుగుయువత జిల్లా సహాయ కార్యదర్శి మద్దిలేటి, క్రిష్ణారెడ్డి, గుండం రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

**- మహిళలు లేకపోతే సమాజ మనుగడే లేదు : జిల్లా ఎస్పీ**

**నంద్యాల, మార్చి 6, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి హోంగార్డుల మహిళలకు ప్రత్యేక చికిత్స శిబిరాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిజిపి కె రాజేంద్రనాథ్‌రెడ్డి అదేశాల మేరకు కర్నూలు రేంజ్ డిఐజి ఎస్ సెంథిల్‌కుమార్ సూచనల మేరకు నందా్యల జిల్లా పరిధిలోని ఆత్మకూరు, ఆళ్లగడ్డ, డోన్, నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలోని హోంగార్డులకు, వారి కుటుంబ సభ్యులకు శాంతిరాం ఆసుపత్రి సహకారంతో మెడికల్ చెకప్‌లనుచేయించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖలో మహిళా సిబ్బందికి ఏదైనా ఆరోగ్యం వస్తే వెంటనే వైద్యచికిత్సలు చేయించుకోవలన్నారు. జీవన శైలీ వల్ల వచ్చే వ్యాధులకు క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు అత్యాధునిక పరికరాల ద్వారా చెక్‌చేసి తగిన చికిత్స అందిస్తామని వారు తెలిపారు. మెడికల్ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు. హోంగార్డులు వారి కుటుంబ సభ్యులకు 350 మందికి పైగా ఉచిత మెడికల్ చెకప్‌లు చేయించారు. మహిళా సిబ్బంది తమ ఆరోగ్య సంరక్షణ పట్ల తగినంత శ్రద్ద తీసుకోవాలని క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్ వంటివి చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్ఐ సుధాకర్, దిశ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ కల్పన నాలుగు సబ్‌డివిజన్ల హోంగార్డుల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.



# నో ఫోన్ జోన్‌గా ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాలు..

**: స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టండి : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**

**కర్నూలు, మార్చి 06, ప్రభాతవార్త :** ఇంటర్మీడియేట్ పరీక్షల కేంద్రాలు నో ఫోన్ జోన్ గా ఉండాలని, అదే విధంగా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు సచివాలయ సర్వీసులను పెంచేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. పిఎంజెవై కార్డులకు సంబంధించి ఇప్పటి వరకు 71% నమోదు చేయడం జరిగిందని, ఇంకా తక్కువ పురోగతి ఉన్న మండలాల వాలంటీర్ల వివరాలు సేకరించి పూర్తి అయ్యేలా చూడాలన్నారు. షాదితో ఫాకు సంబంధించి ఎంపిడిఓ లాగిన్ లో పెండింగ్ ఉన్నాయని వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సర్వీస్ ద్వారా వచ్చిన రుసుమును సంబంధిత ఖాతాలో జమ చేయాలన్నారు. ఎస్డిజి సర్వేకు సంబంధించి పూర్తి స్థాయిలో దృష్టి సారించాలన్నారు. ఎంపిడిఓలు నిత్యం సచివాలయాలను తనిఖీ చేస్తూ సదరు యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి పనులు వేగవంతంగా పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాల పూర్తికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు రానున్న నేపథ్యంలో 167 జూనియర్ కళాశాలకు సంబంధించి విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారన్నారు. మండల కేంద్రాలలోని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందొబస్తు, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ షాపులు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మండలాల తాసిల్దార్లను



ఆదేశించారు. విద్యార్థులతో పాటు విధులు నిర్వహించే ఉపాధ్యాయులు కూడా మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. మండల కేంద్రాలలోని పరీక్ష కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని మండల స్థాయి విద్యుత్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులను మాత్రమే చీఫ్ సూపర్వైజర్ గా నియమించడం జరిగిందని, వారికి మాత్రమే ఇంటర్మీడియేట్ బోర్డు వారు అందించిన కీప్యాడ్ అనుమతించడం జరుగుతుందని డివిఇఓ జమీర్ భాష జిల్లా కలెక్టర్ కు తెలిపారు. కన్సిస్టంట్ రిథమ్ కు సంబంధించి ఏఎన్ఎం, మహిళ పోలీస్ తదితర సిబ్బంది నిత్యం తనిఖీ చేయడంతో పాటు సదరు వివరాలను ఆన్లైన్ నందు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా తాసిల్దార్లు, ఎంపిడిఓలు నిత్యం సచివాలయాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. సమీక్ష సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పిడి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు, మార్చి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో శ్రీమత్కొణిదెల భ్రమరాంబిక మల్లికార్జునస్వామి వార్ల తిరునాల సంధర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలను నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ప్రారంభించారు. పోటీలను ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ కొంగర నవీన్, ఉపసర్పంచ్ బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలన్నారు. పోటీలో మొత్తం 12 జతలు పాల్గొన్నాయి. అనంతరం గెలిపొందిన జట్లకు బహుమతులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్‌షుకూర్, ఆలయ కమిటీ చైర్మన్ విజయకుమార్, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, డైరెక్టర్ సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు మద్దూరు హరిసరోత్తమరెడ్డి, మహేష్, రత్నం, బాలక్రిష్ణ, బ్రహ్మనందరెడ్డి, రాఘవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను పకడ్బందిగా నిర్వహించండి

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్, సిసి కెమెరాలు ఏర్పాటు : జిల్లా జాయింట్ కలెక్టరు**



**నంద్యాల విద్య, మార్చి 6, ప్రభాతవార్త:** వచ్చేరోజుల్లో ఇంటర్మీడియట్, పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టరు టి నిశాంతి సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం విసి హాల్‌లో పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై డిఆర్వో పుల్లయ్యతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4వ తేది వరకు ఇంటర్ పరీక్షలకు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 51 పరీక్ష కేంద్రాల్లో 26,970 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. 10వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేది నుంచి 18వ తేది వరకు 125 పరీక్ష కే ంద్రాల్లో 25,411 మంది పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. పరీక్షాకేంద్రాల వద్ద పటిష్ట పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేయాలని 144 సెక్షన్ అమలుచేయాలని సూచించారు. కేంద్రాల వద్ద విద్యార్థులకు అస్వస్థత కలిగితే అందుకు సిద్దంగా వైద్య ఆరోగ్య అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ నిరంతరంగా ఉండేలా చూడాలని పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసి బస్సులు విద్యార్థులకు అనుకూలంగా నడపాలని సూచించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ముగిసిన తరువాత సమాధాన పత్రాలను పార్సల్ ద్వారా డిస్పాచ్ చేసేందుకు మధ్యాహ్నం 3 గంటల వరకు అనుమతించాలని పోస్టల్ అధికారులను జేసి అదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఏర్పాట్లలో నిక్కచ్చిగా వ్యవహారించాలని ఏమాత్రం తేడా వచ్చినా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో డిఇఓ అనురాధ, ఆర్ఐఓ గురువయ్యశెట్టి, డివిఇఓ సునీత, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, పోలీస్, విద్యుత్, వైద్య, ఆర్టీసి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో.. కర్ణాటక మద్యం..

**- మండలంలో విచ్చలవిడిగా అమ్మకాలు**

**- కేసులు పెట్టినా వదలని వ్యాపారం**



**మద్దికెర, మార్చి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హంప గ్రామంలో మండల పరిషత్తు పాఠశాల ప్రాంగణంలో మందుబాబులు వీరంగా చేస్తున్నారు. ఆ ప్రాంగణం అచ్చు వచ్చినట్లు ఉంది. ఇది సరస్వతి తల్లి మందిరం అని కూడా చూడకుండ అక్కడే మద్యం సేవించి బాటిళ్లను వదిలిపెట్టి పోవడం జరిగింది. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆ బాటిళ్లను చూసి అవాక్కయ్యారు. ఉర్లోనే కాకుండ పాఠశాలలో బాటిల్ కనిపించడంతో మీడియాకి తెలిపారు. అయితే ఇదే గ్రామం నుండి గతంలో మద్యం వ్యాపారం నిర్వహిస్తుండగా బహిరంగంగా పట్టుకుని కేసులు నమోదు చేసినప్పటికీ మరలా ఇదే వ్యాపారం నిర్వహిస్తూ ఉండడం గమనార్హం. ఏదిఏమైనప్పటికీ చదువుల తల్లి ఒడిలో మద్యం బాటిళ్ల కనిపించడంతో తల్లిదండ్రులు మందుబాబులపై కస్సు బుస్సు మంటున్నారు.



# రాతనలో చీలిన ఇండ్లు, రోడ్లు

**- భూకంపమని గ్రామస్తులు భయం..భయం..**

**తుగ్గలి, మార్చి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాతన గ్రామంలో సోమవారం ఉదయం ఇండ్లు,సిమెంట్ రోడ్డు చీలినట్లు రాత గ్రామస్తులు తెలిపారు. భూకంపమా..అని గ్రామస్తులు భయాందోళనకు గురి అవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్,ఎమె ్మల్యే శ్రీదేవమ్మలు రాతన గ్రామానికి చేరుకుని చీలిపోయిన ఇండ్లను,రోడ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వచ్చేవిధంగా మాట్లాడారు. ఇండ్ల పగుళ్లపై సోషలిస్టులతో పరిశోధన చేయిస్తామన్నారు. వారి వెంట తహశీల్దార్ రవి,జడ్‌పిటిసి పులికొండ నాయక్,కోఆప్షన్ సభ్యులు చాంద్ భాషా,సా ్థనిక నాయకులు ఆర్‌వి మోహన్‌రెడ్డి,ఉమామహేశ్వర్‌రెడ్డి,వైసిపి నాయకులు తుగ్గలి మోహన్‌రెడ్డి,జిట్టా నాగేష్,అట్లా గోపాల్‌రెడ్డి,గిరిగట్ల విష్ణువర్థనరెడ్డి,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,సర్వేయర్ గాదిలింగప్ప, విఆర్ఓ నాగేంద్ర తదితరులున్నారు.



# అనవసర యాప్ ల తొలగింపుకు కృషి

**పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి**



**కర్నూలు, మార్చి06 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనవసర యాప్‌ల సమస్యలను శాసన మండలిలో అడుగుపెట్టిన తక్షణమే పరిష్కరిస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి. రామచంద్రారెడ్డి అన్నారు. ఉమ్మడి కడప అనంతపురం జిల్లాలలో ఎంవి రామచంద్రారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో అడుగుపెట్టిన నాటి నుం చే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సామరస్యపరమైన వాతావరణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో కొంతమంది ఉపాధ్యాయులను మభ్య పెట్టి వారి సమస్యలను కనీసం ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకుపోలేద న్నారు కానీ తాను మాత్రం 24 గంటలు ఉపాధ్యాయ వర్గ సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.. ఉపాధ్యాయ వర్గ ప్రతినిధిగా తనకు శాసనమండలిలో అడుగు పెట్టే అవకాశం ఇవ్వాలని అందుకు మీరందరూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి తన విజయానికి కృషి చేయాలని అభ్యర్థించారు.

**సౌమ్యుడు అయినా యం.వి. రామచంద్రారెడ్డి సరైన అభ్యర్థి : పులివెందుల మున్సిపల్ వైస్‌చైర్మన్ వై.ఎస్ . మనోహర్ రెడ్డి:** సేవా దృక్పథం మంచి మనిషి నాయకత్వ లక్షణాలు కలిగిన ఎన్వి రామచంద్రారెడ్డిని ఉపాధ్యాయులందరూ బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిపించాలని పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు.. పులివెందుల నగరంలో వైయస్ మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటే ఎం.వి.రామచంద్ర రెడ్డి శాసనమండలిలో అడుగు పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. **పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ :** యం.వి రామచంద్రారెడ్డి లాంటి సామాజిక స్పృహ సామాజిక దృక్పథం ఉన్న నేతను గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న శాసన మండలి ఎన్నికల ప్రచారం

**: వారి వారి అభ్యర్థుల విజయానికి నువ్వా నేనా?**





**కోవెలకుంట్ల ,మార్చి 6,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 13న జరుగ నున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారము సాదారణ ఎన్నికల అంటే అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తుంది. రాష్ట్ర ంలో 2024లో జరుగు నున్న సాదారణ ఎన్నికలకు ఈ శాసన మండలి ఎని ్నకలు సెమీ ఫైనల్ ఎన్నికలు కావడము తో వైసిపి,తెలుగు దేశ పార్టిలె ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నాయి. అయా పార్టి అదినాయకుల అదేశాల మేరకు అయా నియోజక వర్గాల బాద్యులు అభ్యర్థులు విజయాన్ని వారి భుజాన వేసుకుని ప్రచారము చేస్తున్నారు. గతంలో ఏదో కొంత మందికే పరిమితమైన శాసన మండలి ఎన్నికలే నేడు అసెంబ్లీ ఎన్నికల కంటే బీవత్సము ప్రచారము చేస్తున్నారు. సహజముగా పంచాయిత ఈఎన్నికల కోసం అయా వార్డు మెంబర్లు ఇంటింటా ప్రచారము చేస్తుంటారు కాని శాసన మండలి ఎన్నికలు వాటిని కూడా తలపిస్తున్నాయి ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని అయా శసాన సభ్యులు నియోజక వర్గ ఇంచారి ్జలు వాటిని ప్రతిష్టాతమ్మకంగా తీసుకుని గ్రామాల్లో కూడా ఇంటింటి ప్రచారము చేస్తున్నారు. మరి ముఖ్యంగా బనగానపల్లె నియోజక వర్గంలో బిసి కాటసాని ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాతమ్మకంగా తీసుకుని ప్రచారము చేస్తున్నారు. అయా మండలాల్లోనే కాకుండా గ్రామాల్లో ఉన్న వారిక సంబందించిన కార్యకర్తలచేత కూడా శాసన మండలి ఎని ్నకల ప్రచారము చేయిస్తున్నారు. గ్రామాల్లో నిత్యము సాయంత్రముతెలుగుదేశం వైసిపి నాయకులు పట్టభద్రుల ఇళ్ల వద్దకు వెల్లిన నిత్యము ప్రచారము చేస్తున్నారు. అలాగే కాటసాని, బిసి ఇద్దరు అన్ని మండలాల్లో సుడిగాలి పర్యట చేస్తు ఓటర్లకు అకట్టుకుంటూన్నారు. అలాగే పాఠశాలలు, కాలేజిలో కూడా వీరు ప్రచారము చేస్తున్నారు, వారి ఎన్నికల కోసం కూడా ఇంతటి ప్రచారము చేసి ఉండరనే వాదన వినిస్తున్నాయి మొత్తం మీద శాసన మండలి ఎన్నికలు ఇటు కాటసాని, అటు బిసిలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారము చేస్తుండటముతో అసెంబ్లీ ఎన్నికల ప్రచారము తలనిస్తుంది.

## ముఖ్యమంత్రి ఆశయానికి తూట్లు..

– గత రెండు నెలల నుంచి అందని బియ్యం,బ్యాళ్లు,చక్కెర

**హొళగుంద,మార్చి 6,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదప్రజలకు రేషన్ కార్డు ద్వార నిత్యావసర సరుకులు బియ్యం,బ్యాళ్లు,చక్కెర అందిస్తుంది. అయితే మండల కేంద్రమైన హొళగుందలో షాపునం.31నందు డీలర్ రేషన్‌కార్డుదారులకు గత రెండు నెలల నుంచి బియ్యం,బ్యాళ్లు,చక్కెర ఇవ్వకుండ ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నాడని రేషన్‌కార్డుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే బియ్యం,బ్యాళ్లు,చక్కెర పంపిణీ చేయాల్సి ఉండగా గత కొన్ని నెలల నుండి గోడౌన్ నుండి స్టాక్ రాలేదని కార్డుదారులకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని లబ్ధిదారులు మండిపడ్డారు. గత నెలలో చక్కెర,బ్యాళ్లు ఇవ్వకుండ బియ్యం మాత్రమే 30శాతం మందికి వేయడం జరిగిందని వాపోయారు. ఈ విషయం తహశీల్దార్ తెలుపగా రెండుమూడురోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అయితే హామీ ఇచ్చి నేటికి 25రోజులు గడిచినా సమస్యకు పరిష్కారం చూపలేదని కార్డుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల ఆఖరిలో బియ్యం వేస్తామని వేలిముద్రలు వేయించుకుని స్లిప్పు ఇవ్వడం జరిగిందని అయినా ఇంతవరకు బియ్యం వేయకుండ కాలయాపన చేస్తున్నాడని కార్డుదారులు మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కార్డుదారులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అబ్దుల్ రహిమాన్,హమీద్,సుభాన్,గాదిలింగ,జమీవుల్లా తదితరులున్నారు.

## గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం

– ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద,మార్చి 6,ప్రభాతవార్త :** గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని ఎండి హళ్లి సర్పంచ్ జి సుధాకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలో జెజెవైఎం కింద మంజూరైన బోరును వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో త్వరలో పైప్‌లైన్ వేయించి ఇంటింటికి తాగునీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో బోరును వేయించినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో కొత్త కనెక్షన్లు కావాలంటే పంచాయతీ కార్యదర్శి లేదా తమ దృష్టికి తేవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులున్నారు.

## ఏపికి పెట్టుబడుల వెల్లువ

– వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి

**మంత్రాలయం,మార్చి 6,ప్రభాతవార్త:** విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.సోమవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాల యంలో యువకులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ ఏపికి 378 ఒప్పందాలకు గాను రూ.13.41 లక్షల పెట్టుబడి,ఆరు లక్షల మంది యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు.ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కుమారస్వామి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్ గారూ.. పిల్లల పట్ల శ్రద్ధ వహించండి..



**మిడుతూరు, మార్చి06, ప్రభాతవార్త ;** రాష్ట్ర ప్రభుత్వం విద్యపట్ల నాణమైఐన విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో ముందుగా విద్యార్థులకు అందే సౌకర్యాలను మెరుగుపరుస్తూ కోట్ల వెచ్చించి భవన నిర్మాణాలు, మౌలిక వసతులు కల్పిస్తున్నన క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శ్రద్ధ కనబరచక పోవడంతో అనుకున్న లక్ష్యం దారి తప్పి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు అడ్డుకట్ట పడే ప్రమాదం నెలకొంది. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని మిడుతూరులోని ఎస్సీ బాలుర వసతిగృహం వార్డెన్ రవికుమార్ విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధపై పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి మరిస్వామి విమర్శించారు. ప్రతిరోజూ వార్డెన్ సంరక్షణలో హాస్టల్ విద్యార్థులు విద్యానభ్యసించాల్సి న అందుకు వార్డెన్ ప్రవర్తన వ్యతిరేకంగా ఉందన్నారు. ఏదో తాను అప్పుడప్పుడు కొంత సమయం హాస్టళ్లలో హాజరుకావడానికి ప్రాధాన్యతనిస్తున్నారు గానీ విద్యార్థుల విద్య, క్రమశిక్షణ పట్ల వార్డెన్ నిర్లక్ష్యం వహిస్తున్నాడన్నారు. హాస్టల్ గ్రామం వెలుపల ఉండడం వల్ల వార్డెన్ హాస్టల్‌లో లేకపోతే విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే దనిఇకి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. అంతేగాకుండా వార్డెన్ రాత్రి సమయాల్లో హాస్టల్‌లో ఉండాల్సి ఉన్న దానికి విరుద్ధంగా ఆయన రాత్రి హాస్టల్‌లో ఉండడంలేదని వారన్నారు. ఇప్పట ికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు బిట్టు, అరవింద్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజిక తనిఖీలో పూర్తి సహకారం అందించాలి

– ఎంపిడిఓ బివి రమణ

**పగిడ్యాల, మార్చి 6,ప్రభాతవార్త :** ఉపాధిపనులకు సంబంధించి సమాజిక తనిఖీ బృందానికి ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వేల్ఫేర్ అసిస్టెంట్‌లు పూర్తిసహకారం అందించాలనీ ఎంపిడిఓ బివి.రమణ అన్నారు. సోమవారం పగిడ్యాల మండలానికి సామాజిక తనిఖీ బృందం రావడం జరిగింది. 2021-2022వ అర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పనులపై పంచాయతీ రాజ్‌లో జరిగిన సచివాలయం భవనాలు, సిసిరోడ్లు, డ్రైనేజి ఫైనాన్స్‌పై సమాజిక తనిఖీ నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. అందుకు సంబంధించిన సమావేశం ఎంపిడిఓ బివి.రమణ అధ్యక్షతన జరిగింది. తనిఖీ బృందం ఎస్‌అర్‌పి నాగార్జున మాట్లాడుతూ పనుల తనిఖీ లో సిబ్బందికి సహకరించాలనీ కోరారు. ఎంపిడిఓ బివి.రమణ మాట్లాడుతూ తప్పనిసరిగా తనిఖీ బృందానికి అయాశాఖలకు సంబంధించిన సిబ్బంది తప్పనిసరిగా సహకరించాలనీ, సామరస్యంగా జరిగేట్లు చూడాలనీ ఎంపిడిఓ బివి.రమణ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఓఅర్‌డి పుల్లయ్య, ఎఇ వెంకటేశ్వర్లు, ఎపిఓ మద్దిలేటి, ఈసి అశోక్, డిఅర్‌పిలు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణి వాహనాలపై సి.యం.జగన్ బొమ్మను తొలగించాలి

**నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్‌కు విరుద్దంగా నియోజకవర్గంలో రేషన్ పంపిణి వాహనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మలు అలాగే ఉన్న సంభంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే వాటిని తొలగించాలని లేని పక్షంలో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసా ్తమని వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ, సంఘం మండల ఉపాధ్యాక్షులు వేణుగోపాల్ తెలిపారు. కోడ్ నిభంధనల ప్రకారం బహిరంగ ప్రదేశంలో ప్రభుత్వ పథకాలకు సంభంధించి సి.యం, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు పోటోలకు, నేతల విగ్రహాలకు ముసుగులు వేయాలి కాని ఇక్కడ నిభంధనలకు నీళ్ళు వదిలారని సి.యం.పోటోతో వాహనాలు తిరుగుతున్నాయని ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించాలని వారు డిమాండ్ చేశారు.

## చౌడేశ్వరిమాతకు పౌర్ణమి సేవలు

**బనగానపల్లె,మార్చి6,ప్రభాతవార్త:** మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరిమాత ఆలయంలో ఫల్లుణ పౌర్ణమి సేవలు అమ్మవారికి శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోమ వారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ఉదయం కుంకుమార్చనలు, అభిషేకాలు, ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంకాలం అమ్మవారికి పల్లకిసేవ భక్తులతో కలిసి నిర్వహించారు.అనంతరం సహస్ర దీపాలంకరణ మరియు ఊంజల్‌సేవ ప్రత్యేక మండపంలో నిర్వహించారు.ఆలయ ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో అమ్మవారికి పౌర్ణమి సేవలు అర్చకులు,ఆలయ సిబ్బంది,భక్తులతో కలిసి నిర్వహించారు.

## కదిరి లక్ష్మినరసింహస్వామి సన్నిధిలో వైసీపీ నేత

**బనగానపల్లెరూరల్,మార్చి6,ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా కదిరి పట్టణంలోని కదిరి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని బనగానపల్లె మండలం మీరాపురం గ్రామా నికి చెందిన వైసీపీ నాయకుడు బత్తుల రాంమోహన్‌రెడ్డి సోమవారం దర్శించుకు న్నారు. రాంమోహన్‌రెడ్డి సోదరుడు మల్లికార్జునరెడ్డి అక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్నారు.శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాంమోహన ్‌రెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## మైనర్ బాలుడు అదృశ్యం

**బనగానపల్లెరూరల్,మార్చి6,ప్రభాతవార్త:** బనగానపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలోని తమ్మడపల్లె గ్రామానికి చెందిన ఎద్దుల నాగశేషుడి కుమారుడు పదహైదు సంవత్స రాల శివరామ ప్రకాష్ కనిపించడంలేదని ఎస్‌ఐ పి.రామిరెడ్డి తెలిపారు.శివరామ ప్రకాష్ బనగానపల్లెలోని మోడల్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నాడని అతని ఆరోగ్యం సరిగాలేనందున ఇంటికి వచ్చి తిరిగి స్కూల్‌కు వెళ్లేందుకు వాయిదాలు వేస్తుడడంతో తండ్రి మందలించినట్లు తెలిపారు.దీంతో విదా ్యర్థి తాను మోడల్ స్కూల్ హాస్టల్‌కు వెళాతనని చెప్పి వెళ్లాడని అయితే అక్కడికి రాలేదని స్కూల్ సిబ్బంది ద్వారా తెలిసిందన్నారు.తాము సోమవారం తండ్రి నాగశేషుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామిరెడ్డి తెలిపారు.బాలుడు ఆచూకీ తెలిసిన వారు బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు 9121101123,ఎస్‌ఐ పి.రామిరెడ్డి 9121101124 నంబర్లకు తెలియజేయాలని వారు తెలిపారు.

## అల్లుగుండు హైస్కూల్‌లో పాఠాలు చెప్పిన ఎంఇఓ

**వెల్దుర్తి,మార్చి6,ప్రభాతవార్త :** మండలంలోని అల్లుగుండు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం ఎంఇఓ ఇందిర పదోతరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పారు.సాంఘికశాస్త్రంకు సంబంధించి విద్యార్థులతో ఆమె చర్చించారు.వారికి కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.ఎప్పుడు తనిఖీలే కాదు.ఇలా పాఠాలు సైతం చెప్పగలను అని ఆమె నిరూపించుకున్నారు.

## లింగంపల్లిలో గడ్డివాములు దగ్ధం

– రూ.50వేలు ఆస్తినష్టం

**హొళగుంద,మార్చి 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో గొల్ల శేషాద్రి,రామన్న అనే రైతులకు చెందిన గడ్డివాములు అగ్నికి ఆహుతి అయినట్లు భాదితులు పేర్కొన్నారు. సోమవారం భాదితులు,గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఉదయం 11గంటల సమయంలో అకస్మాత్తుగా గడ్డివాములకు మంటలు చెలరేగడంతో కాలిబూడిదయ్యాయని దాదాపు రూ.50వేలకుపైగా ఆస్తినష్టం వాటిల్లిందని తెలిపారు. గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికి గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయని వారు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన గొల్ల శేషాద్రి,రామన్న అనే రైతులు కర్ణాటక నుండి రెండు ట్రాక్టర్ల వరిగడ్డి,రెండు ట్రాక్టర్లు జొన్నసొప్పను కొని పొలంలో నిల్వ చేశామని అయితే గడ్డివాములు అకస్మాత్తుగా కాలిపోవడంతో మూగజీవాలకు పశుగ్రాసం లేకుండ పోయిందని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని భాదితులు కోరారు. విషయం తెలుసుకున్న విఆర్‌ఓ నాగరాజు నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి భాదితుడికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## టీడీపీని వీడి వైసీపీలోకి చేరిక



**బనగానపల్లె, మార్చి6, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు సోమవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో బనగానపల్లెలోని వైసీపీ కార్యాలయం వద్ద టీడీపీని వీడి వైసీపీలో చేరారు.బెలుం గ్రామానికి చెందిన బోయ నరసింహుడు,బోయ కంబగిరి రాముడు,బోయ రవి,వార్డుమెంబర్ షేక్ ఖలీల్ బాషా,బోయ రాజా,బోయ గణమద్దిలేటి,బోయ రాజు,బోయ వెంకటేష్,బోయ నడిపి సూరి,శ్రీరాములు,బాలయ్య,బోయ దస్తగిరి,రాంమోహన్,చిన్నమోహన్,సుంకన్న,రాముడు,చిన్నరాముడు,రమేష్ తదితరులతోపాటు మరికొన్ని కుటుంబాలకు చెందిన వారికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైసీపీలో చేరారన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్క పేదవానికి అందించడానికి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేటట్లు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.కులాలకు,మతాలకు,రాజకీయాలకు అతీతంగా కరోనా కష్టకాలంలో కూడ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీ పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల పరంపర మొదలైందని చెప్పారు.బెలుం గ్రామానికి చెందిన 60కుటుంబాలు టీడీపీ నుంచి వైసీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.పార్టీలో చేరినవారందరికి తాను సముచిత స్థానం కల్పిస్తానని వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లప్పుడు అందిస్తానని ఆయన తెలియజేశారు.2024ఎన్నికల్లో వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుళరెడ్డి,బెలుం గ్రామ వైసీపీ నాయకులు,ఉపసర్పంచ్ మహేశ్వరరెడ్డి,సచివాలయ కన్వీనర్ దస్తగిరి,కొలిమిగుండ్ల మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు నరసింహుడు,బెలుంశింగవరం మాజీ సర్పంచ్ శివయ్య,కోటపాడు ఈశ్వర్‌రెడ్డి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగులు బయోమెట్రిక్ తప్పనిసరి..

**వెల్దుర్తి,మార్చి6,ప్రభాతవార్త :** సచివాలయం ఉద్యోగులు బయోమెట్రిక్ తప్పనిసరిగా 100 శాతం వేయాలని ఎంపిడిఓ శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని రామళ్లకోట సచివాలయాన్ని ఆయన ఇఓఆర్డీ నరసింహులుతో కలిసి సోమవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు.రికార్డులు పరిశీలించారు.ఇంటిపన్నుల వసూళ్ళ వివరాలనుఈ సందర్భంగా ఎంపిడిఓ సచివాలయం ఉద్యోగులతో సమావేశం అయ్యారు.వాలంటీర్లకు అప్పగించిన సర్వేను 100 శాతం పూర్తిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో రుగ్మతలు దూరం - ఎమ్మెల్యే కాటసాని




**బనగానపల్లె,మార్చి6,ప్రభాతవార్త:** చిరుధాన్యాల వాడకం వల్ల అనేక రుగ్మతలు దూరమవుతాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఒక కృషివిజ్ఞాన కేంద్రం మరియు ఒక ప్రైవేట్ చిరుధాన్యాల సంస్థ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సదస్సు కేవీకే హెడ్ ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో రుగ్మతలు పెరుగుతున్నాయని ఇందుకు ఆహార అలవాట్లే కారణమని తెలిపారు.వీటి నుంచి బయటపడేందుకు చిరుధాన్యాల వాడకమే మార్గమని తెలిపారు.ప్రతిఒక్కరు వారి ఆహారంలో చిరుధాన్యాలను తప్పక ఉండేలా చూసుకోవాలని ఆయన తెలియజేశారు.మరొక ముఖ్య అతిథి చిరుధాన్యాల మీద ప్రయోగాలు నిర్వహించిన పద్మశ్రీ ఖాదర్ వలి మాట్లాడుతూ చిరుధాన్యాలైనా కొర్రలు,అందుకొర్రలు,సామలు,వరిగలు,ఊదలు,అరికల గురించి వాటితో తయారుచేయబడే ఆహార పదార్థాలను,వాటి ఉపయోగాలను వివరించారు.చిరుధాన్యాలను క్రమం తప్పకుండా ఆహారంగా తీసుకోవడం వల్ల దీర్ఘకాలికలైన రుగ్మతలైన డయాబెటిస్,బీపీ,గ్యాస్ట్రబుల్ మరియు హృదయ సంబంధ రోగాలను నయం చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఇలా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా వైద్యానికి అయ్యే ఖర్చులను పూర్తిగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు.చిన్న పిల్లలకు ఫాస్ట్‌ఫుడ్స్,జంక్‌ఫుడ్స్ అలవాటు చేయరాదని వాటికి వారిని దూరంగా ఉంచాలని ఆయన సూచించారు.చిరుధాన్యాలతో తయారైన ఆహార ఉత్పత్తులను అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో చిరుధాన్యాల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు లక్ష్మిప్రియ,సుధాకర్,బాలరాజు,ఆదినారాయణ,రవిగౌడ్,సీఅండ్‌సీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్,ఐసీడీఎస్ సిబ్బంది,వెలుగు సిబ్బంది,రైతులు,రైతు మహిళలు,విదా ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జలకళ పథకంలో రైతుల జీవితాల్లో వెలుగులు



**బనగానపల్లె,మార్చి6,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి వైఎస్సార్ జలకళ పథకం రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.సోమవారం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఎమ్మెల్యే నివాసానికి వచ్చి ఆయనను పూలమాలలు వేసి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్సార్ జలకళ పథకం ద్వారా నియోజకవర్గ పరిధిలో 800బోర్లు వేయడం జరిగిందని జిల్లాలోనే అత్యధికంగా బోర్లువేసిన నియోజకవర్గంగా గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు.తాము ఏ సమయంలో మొదలుపెట్టాంకాని వేసిన ప్రతి బోరు సక్సెస్ అయిందని ఆయన తెలిపారు.నియోజకవర్గ పరిధిలో కొలిమిగుండ్ల మండలం తోళ్లమడుగు,ఉమ్మాయిపల్లె గ్రామాల్లో 24 బోర్లు జలకళ పథకం ద్వారా వేయడం జరిగిందని తెలిపారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులపక్షపాతి అని అందుకే రైతుల పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.రైతులకు పంటనష్టపరిహారం జాప్యంలేకుండా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఏ సీజన్‌లో పంటనష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం ప్రభుత్వం నుండి అందుతుందని ఆయన తెలిపారు.రైతులు పెట్టుబడి కొరకు రైతు భరోసా పథకం ద్వారా ప్రతి సంవత్సరం రూ.13500లు రైతుల ఖాతాల్లో వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్ధారణ పరీక్షలు



**ఆదోని,మార్చి 6,ప్రభాతవార్త :** ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్ధారణ పరీక్షలు ప్రత్యేకమైన వైద్య బృందంతో నిర్వహించినట్లు ఐఇ కోఆర్డినేటర్ విజయప్రసాద్ రావు,అసిస్టెంట్ కోఆర్డినేటర్ వాణిలు తెలిపారు. ఏపి సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయం కర్నూలు వారిచే స్థానిక సి మల్లికార్జున విద్యాలయంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు(దివ్యాంగులు)ఉచిత ఉపకరణములు అవసరమైన వారికి వికలాంగ స్థాయిని బట్టి వీల్‌ఛైర్లు,రోలేటర్లు,క్రచ్చెస్,ట్రైసైకిళ్లు,సెరిబ్రల్ పాలసీ, సిపి కుర్చీలు అందచేయుటకై ఉచిత వైకల్య నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఆదోని డివిజన్‌కు చెందిన మండలాల నుంచి ప్రత్యేక అవసరాల పిల్లలు మరియు తల్లిదండ్రులు హాజరయ్యారు. మండల విద్యాశాఖాధికారి శివరాములు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉపకరణముల సహాయంతో సాధారణ విద్యార్థులతో పాటు విద్యను అభ్యసించడానికి పాఠశాలకు వెళ్లడానికి నిత్య జీవితంలో వివిధ పనులకు దైనందిన పనులను చేసుకోవడానికి సౌలభ్యముగా ఉండునన్నారు. ఆర్టిఫిషియల్ లిమ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ అలిమ్కో కాన్పూర్ వారి ద్వారా అందచేయబడతాయన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాల పిల్లలు వీటిని సద్వినియోగం చేసుకుని విద్యాభ్యాసం కొనసాగించాలన్నారు. ఉపకరణములు వాడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పిలు,స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్లు, ఫిజియోథెరపిస్టులు పాల్గొనా ్నరు.

## వెన్నపూస రవీంద్రరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

– వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా

**హొళగుంద,మార్చి 5,ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,ఎమ్మెల్సీ మండల ఇంచార్ ్జ మల్లికార్జున,ఎస్‌కె గిరిలు ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం హొళగుందలోని ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలలు,పోలీస్‌స్టేషన్‌లో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ బలపరుస్తున్న వెన్నపూస రవీంద్రరెడ్డికి మొదటి ప్రాధన్యత ఓటును వేసి వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోగిలతోట వెంకటేష్,మల్లయ్య,లక్ష్మన్న,దొడ్డబసప్ప తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డిరాంభూపాల్‌రెడ్డిని గెలిపించుకుందాం

**కౌతాళం, మార్చి06, ప్రభాతవార్త ;** చదువుకున్న యువత టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డిరాంభూపాల్‌రెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు, మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకుడు ఉలిగయ్య అన్నారు. కౌతాళం మండలంలోని రాజనగర్, లక్ష్మమ్మవ్వ గుడి, కరణి, పొదలకుంట గ్రామాల్లో పర్యటించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రాలయం సీనియర్ నాయకులు ఉలిగయ్య మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక ప్రతి జనవరికి జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. బోగస్ ఓటర్ తయారు చేసి గెలవాలని, వారంలో సీపీఎస్ రద్దు చేస్తారని, దొంగ హామీలు ఇచ్చి, నిరుద్యోగ యువతను నట్టే ముంచి మాట తప్పవ, ఇప్పుడు పట్టభద్రుల ఓటు అడగడానికి నీకు కనీసం సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. అందుకోసమే చదువుకున్న వ్యక్తులుగా పట్టభద్రులందరూ మరియు ఉపాధ్యాయులు టీడీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలిలో నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రామలింగన్న, సతీష్‌నాయుడు, సిద్ధప్ప, హొల్వి, నీలకంఠరెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి రహిమాన్, తెలుగు యువత గొట్టయ్య, మూకన్న, రమేష్, కృష్ణ, అమ్ము, వాలీ, బోయతాయన్న, లక్కేగోవిందు, నభి, నాగరాజు, కురువ నగేష్, లింగేష్, రుషి, తెలుగు యువత నియోజకవర్గ నాయకుడు సతీష్ నాయుడు, చూడి రోహిత్, బద్రి, సురేష్‌నాయుడు,, యువసేన సభ్యులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిను గెలిపించాలని ప్రచారం

**కౌతాళం, మార్చి06, ప్రభాతవార్త ;** మండలంలోని చూడి, చిరుతపల్లి, మల్లన్నహట్టి, తిప్పలదొడ్డి, కరణి గ్రామాల్లో రైతుసంఘం, కేవీపీఎస్, వ్యవసాయ కార్మికసంఘం, డీవైఎఫ్‌ఐ నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సోమవారం ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్‌లో పట్టభద్రులందరూ ఓటు వేయాలని వారు ఓటర్‌లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరన్న, నాగరాజు, మారయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతుల చేతుల్లో రాష్ట్ర ప్రభుత్వం ; జెడ్పీటీసీ



**మిడుతూరు, మార్చి06, ప్రభాతవార్త ;** మన రాష్ట్ర భవిష్యత్ విద్యావంతుల చేతుల్లో ఉందని, విద్యావంతులు సరైన నిర్ణయం తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌కు పునాదులు వేయాలని జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, చైర్మన్ నాగతులసి రెడ్డిలు అన్నారు. మండలంలోని కడుమూరు గ్రామంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు కోసం వైకాపా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు లక్షల కోట్లకు పైగా పెట్టుబడుల వరద రానుందని, అందులో వేలాదిమందికి విద్యావేత్తలకు ఉద్యోగ కల్పనకు సాధ్యమైతుందన్నారు. ఇప్పుడు వేసే గెలుపు పునాది రానున్న అసెంబ్లీ ఎన్నికల విజయభేరికి శ్రీకారం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నభిరసూల్, వైకాపా నాయకులు శివశంకర్‌రెడ్డి, సర్పంచ్ జీవరత్నం, ఇదయ్‌తుల్లా, ఉప సర్పంచ్ తువ్వాలోకేశ్వర్‌రెడ్డి, చిన్నపుల్లారెడ్డి, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు అభివృద్ధిపై జగనన్నను కలిసిన ఎమ్మెల్యే



**గూడూరు,మార్చి 6, ప్రభాతవార్త ః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తాడెపలే ్ల క్యాంపు కార్యాలయంలో కోడుమూరు అభివృద్ధిపై ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ సతీమణి విజయలలితలు కలిసారు. ఈ మేరకు జగనన్న స్పందించి కోడుమూరు అసెంబ్లీపై ప్రత్యేక దృష్టిని సారిస్తానని,అభివృద్ధికి సహకరిస్తానని హామిచ్చినట్లు తెలుస్తోంది. అలాగే కోడుమూరుకు ప్రభుత్వ డిగ్రీ కళశాల ఏర్పాటు,గూడూరుకు ఐటిఐ కాలేజీతో పాటు రింగ్ రోడ్డు ఏర్పాటు, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు అనువైన రహదారులను అభివృద్ధి చేయా లని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిసింది. ఎమ్మెల్యే అడిగిన సమస్యలపై జగనన్న సానుకూలంగా స్పందించినట్లు ఆ పార్టీ శ్రేణులు ప్రభాతవార్తకు తెలిపారు.

## ఘనంగా మదరసా ఎ సిరాజ్ ఉలుం జల్సా

**గూడూరు,మార్చి 6, ప్రభాతవార్త ః** మండలంలోని పొన్నకల్ గ్రామంలో మదరసా ఎ సిరాజ్ ఉలుం జల్సా కార్యక్రమంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమాలు ఈ ఏడాది పొన్నకల్‌లో నిర్వహించినట్లు ముస్లీం పెద్దలు వివరించారు. ఈ మదర్‌సాలో చదువులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు హాఫీసు పట్టాలను మదర్‌సా పెద్దలు అందించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మిగనూరు,కోడుమూరు, గూడూరు మండలాల నుంచి ముస్లీంలు భారీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మౌలానా సాహిద్ అహమ్మద్ ఖాన్,పిఎం ముజంభీర్ సాహెబ్,ముత్తీఫ్ మనుసూర్ సాహెబ్, నగర పంచాయతీ వైఎస్ చైర్మన్ అస్లాం,అబ్దుల్ రహిమాన్,రహంతుల్లా,షఫీ,ఖజా,దౌలత్,ఖాద్రీ,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలకు పాకిన ఎమ్మెల్సీ ప్రచారం

– మండలంలో దూసుకెళ్తున్న తెదేపా నాయకులు

**మద్దికెర,మార్చి 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు టిడిపి ప్రచారం పల్లెపట్నం అనే తేడా లేకుండా దూసుకెళ్తుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి అయినటువంటి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని వాడవాడల ప్రతి ఓటరు ఇంటి దగ్గరకు వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పెరవలి రామాంజనేయులు,మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మూలింటి రాము,నాయకులు మూలింటి రంగస్వామి,మంగళ రంగస్వామి,9వ వార్డుమెంబర్ మైల ప్రభాకర్,కురువ అయ్యప్ప,వడ్డే శ్రీరాములు,చాకలి నాగప్ప,ఖలీల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పోలింగు కేంద్రాలను పరిశీలించిన తహశీలుదారు



**కోవెలకుంట్ల,మార్చి 6,ప్రభాతవార్త** ఈ నెల 13వ తేదిన జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలదృశ్య ఏర్పాట్లు చేసిన పోలింగు కేంద్రాని మండల కేంద్రమైన సంజామల్లో తహశీలుదారు మల్లికార్జునరావు సోమవారము చెక్ చేశారు.13న తేదిన రాయలసీమ పట్టభద్రుల, ఉపాద్యాయ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను అయన పరిశీలించారు,. ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాలు నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా నాయకుని మృతి పార్టీకి తీరనిలోటు-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,మార్చి6,ప్రభాతవార్త :** క్రిష్ణగిరి మండల వైకాపా నాయకులు రఘురామిరెడ్డి అకాల మృతి వైకాపా పార్టీకి తీరని లోటని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని కోయిలకొండ సింగిల్ విండో ప్రెసిడెంట్ చిట్యాల సుధాకర్రెడ్డి సోదరులు రఘురామిరెడ్డి మరణవార్త విన్న పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి సోమవారం మృతుని స్వగ్రామానికి చేరుకున్నారు.మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.మీ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నామన్నారు.

## ఉపాధి కల్పించలేని ప్రభుత్వానికి ఓటుతో బుద్ది చెప్పండి

### - డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి



**బేతంచెర్ల,మార్చి6,ప్రభాతవార్త:** రాష్ట్రంలో యువతీ యువకులకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఓటుతో బుద్ది చెప్పాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ ధర్మవరం సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం బేతంచెర్ల పట్టణంలోని ప్రైవేట్,ప్రభుత్వ విద్యాసంస్థల్లో స్థానిక నాయకులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీగా టీడీపీ బలపరిచిన భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో చదువుకున్న యువతీయువకులు ఉద్యోగ,ఉపాధిలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు.కేవలం మాటలతోనే అధికారాన్ని చేపట్టి ఆ తరువాత రాష్ట్రంలోని ఎవరిని పట్టించుకున్న పాపానపోలేదని ఆయన అన్నారు.విజ్ఞులైన పట్టభద్రులు ఈనెల 13వ తేదిన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రకాలుగా ఉద్యోగ,ఉపాధి కల్పించే స్థోమత కలిగిన టీడీపీ బలపరిచిన అభ్యర్థికి ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు.ఆయనతోపాటు టీడీపీ మండల కన్వీనర్ యల్లనాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,తిరుమలేష్ చౌదరి,మాజీ ఎంపిటీసీ జాకీరుల్లాబేగ్,నాగేశ్వరరెడ్డి,ఆవుల రామకృష్ణ,భీమారెడ్డి,లోకేష్ గౌడ్,ఉన్నం చంద్రశేఖర్,ఉన్నం సుధాకర్,టైలర్ రాముడు,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్,క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర కార ్యదర్శి మేకల నాగరాజు,డోన్ మార్కెట్‌యార్డు కమిటీ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్,మండల ఐ టీడీపీ అధ్యక్షులు మాధవ్,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

### మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన మంగంపేట తాండా గ్రామస్తులు



బనగానపల్లెరూరల్, మార్చి6, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అవుకు మండలం మంగంపేట తండా గ్రామం వైఎస్సార్‌సీపీకి చెందిన 15కుటుంబాలు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో గొలు నాయక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి సోమవారం చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి టీడీపీలోకి చేరిన భాస్కర్ నాయక్,శ్రీరాములు,రాముల నాయక్,పిదావత్ సోముల నాయక్,వెంకటరాముడు నాయక్,డాకు నాయక్,కూర నాయక్,కొర్ర రామాంజనేయులు నాయక్,కడ్లావత్ బాలరాజు నాయక్,జమానాయక్‌లకు పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ మంగంపేట తండా గ్రామంలో వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఎటువంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలేదన్న కారణంతోనే తాండా ప్రజలు విసుగు చెంది టీడీపీలో చేరడం జరిగిందన్నారు.ఇందులో భాగంగానే తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కావునా నియోజకవర్గంలో త్వరలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరడానికి చాలా మంది నాయకులు,కార్యకర్తలు ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేరేలా...

## అందరికి అందుబాటు ధరలతో ఎస్ ఎస్ ఇన్ఫ్రా అండ్ బిల్డర్స్ డెవలపర్స్ కాటసాని రాంభూపాల్ రెడ్డి,

### పాణ్యం ఎమ్మెల్యే, టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు.



**బళ్లారి చౌరస్తా, మార్చి 5 ప్రభావర్త వార్త :** కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తా, స్కందన్సి షాపింగ్ మాల్ లో సోమవారం ఎస్ ఎస్ ఇన్ఫ్రా బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత ఇలియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే,టిడిడి ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ హాఫీజ్ ఖాన్, మేయర్ బి.వై. రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్ రెడ్డిలు హజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో గృహ నిర్మాణాలుఏర్పాటు చేయడం జరుగుతుందని తేలిపారు. భవిష్యత్‌లో కంపెనీ పురోభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఇన్ఫ్రా బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించకూడదు

### -షోకాజ్ నోటీసులు వెనక్కు తీసుకోవాలి -జిల్లా ప్యాప్టో సంఘం



**నంద్యాల విద్య, మార్చి 6, ప్రభాతవార్త:** చిన్న చిన్న తప్పులను సాకుగా చూపి ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం అధికారులను ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించడం తగదని జిల్లా ప్యాప్టో చైర్మన్ మాధవస్వామి, జిల్లా జనరల్ సెక్రెటరీ మేకల సుబ్బన్నలు పేర్కొన్నారు. సోమవారం ప్యాప్టో అధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమెమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులే ఓటర్లుగా ఉంటారు కాబట్టి ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటారని తెలిపారు. అధికారులు వివక్షపూరితంగా కొందరికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం తగదన్నారు. అధికారులు ఉపాధ్యాయ సంఘాల మధ్య చిచ్చుపెట్టె విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులపై పనివత్తిడి భారం తగ్గించాలని బోధనేతర పనుల్లో నుంచి వారిని తప్పించాలని నాడు నేడు పనులతో బోధనకు అటంకం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు తగ్గడానికి ఉపాధ్యాయుల్లో అభద్రతాభావం పెరగడానికి ప్రబుత్వమే కారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా బోధన నైపుణ్యాలు తగ్గుతాయని పేర్కొన్నారు. అధికారులు జారీచేసిన రాష్ట్ర ప్యాప్టో నాయకులైన హృదరాజు, తిమ్మన్న, జోషఫ్ లక్ష్మయ్యలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు వెంటనే వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యపట్ల వివక్షతచూపుతూ ఉపాధ్యాయులను, పాఠశాలలను నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో రూటా నాయకులు జమాన్, ఏపిటిఎఫ్257 నాయకుడు శివయ్య, యూటిఎఫ్ ప్రసాద్, ఎస్టీయు మౌలాలి, శ్రీనివాసరావు, పిఇటిఎస్‌ఏ పిడిల సంఘం రవికుమార్‌లతో పాటు శ్రీనివాసులు, సాంబశివుడు, పుల్లయ్య, దస్తగిరి తదితర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

## హోరెత్తిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాలు

### - అభ్యర్థుల గెలుపు కోసం నేతల పాట్లు



కోడుమూరు, మార్చి 6, ప్రభాతవార్త ః పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ,పట్టభద్రుల నియోజకవర్గాలకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాలు హోరెత్తిస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల గెలుపు కోసం ఆయా రాజకీయ పార్టీలు, వామపక్షాలు, ఉపాధ్యాయ సంఘాలు, పట్టభద్రుల సంఘాల ప్రతినిధుల సైతం వారిదైన శైలిలో ఎన్నికల ప్రచారాలను నిర్వహిస్తున్నారు. ఆయా స్థానాలకు పోటీకి దిగిన అభ్యర్థులు మాత్రం ఇంత వరకు నియోజకవర్గంలో ఎక్కడా కూడా ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారాలను నిర్వహించ లేదనే చెప్పాలి.బరిలో దిగిన అభ్యర్థులను బలపరుస్తున్న వైకాపా,తెలుగుదేశం పార్టీల నేతలు, నాయకులు,కార్యకర్తలంతా గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాలను నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపిస్తే పశ్చిమ రాయలసీమ నియోజకవర్గాలను అభివృద్ధి చేసి చూపిస్తామని ఎవరికి వారు ఓటర్లను ఆకర్షించేందుకు పాట్లు పడుతున్నారు. ఇలా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్న ఆయా ప్రధాన పార్టీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికలల్లో పట్టభద్రుల స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థుల విజయాల కోసం ప్రధానంగా వైకాపా,తెలుగుదేశం పార్టీల మధ్యే పోటీ కీలకంగా మారింది. అధికార పార్టీ నుంచి పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీకి దిగిన వైకాపా అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డి,తెలుగుదేశం పార్టీ మద్దత్తుతో బరిలో దిగిన భీంరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు తలపడుతున్నారు. ఈ ఇరువురి అభ్యర్థుల గెలుపు కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల ప్రచారాలను హోరెత్తిస్తున్నారు. వైకాపా పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం కోడుమూరు శాసన సభ్యుడు డాక్టర్ సుధాకర్ నియోజకవర్గంలోని కోడుమూరు, సి.బెళగల్,గూడూరు మండలాలలో ఎన్నికల ప్రచారాలను నిర్వహిస్తున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నుంచి కోడమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకేపోగు ప్రభాకర్ కూడా నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఎన్నికల ప్రచారాలను నిర్వహిస్తున్నారు. ఏది ఎమైన ఎమె మ్మెల్సీ ఎన్నికల్లో బరిలో దిగిన అభ్యర్థుల విజయాలు ఎలా ఉంటాయనేది ఈ నెల 13వ తేదిన జరిగే ఎన్నికల వరకు వేచి ఉండాల్సిందే.

## పోలింగ్ అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి - రెండవ విడత శిక్షణలో ట్రైనర్లు



**నంద్యాల, మార్చి 6, ప్రభాతవార్తః** జిల్లాలో 61 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలున్నాయని 49 మంది అభ ్యర్థులు పోటీచేస్తున్న నేపధ్యంలో బ్యాలెట్ పేపర్ పెద్దగా ఉంటుందని జాగ్రత్తగా పోలింగ్ అధికారులు వ్యవహరించాలని డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ కామేశ్వర్‌రావులు తెలిపారు. సోమవారం పోలింగ్ నిర్వహణపై రెండవ విడత శిక్షణ కార్యక్రమం జరిగింది. మాన్యువల్ ఓటింగ్ పద్దతి బ్యాలెట్ బాక్స్ ఓపెనింగ్, క్లోజింగ్ చేయాల్సిన విధానంపై లైవ్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని అదేశాల మేరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయ పోలింగ్ కేం ద్రాలు 30 ఉన్నాయని 12 మంది పోటీచేస్తున్న అభ్యర్థులతో బ్యాలెట్ పేపర్ ఉంటుందన్నారు. మొత్తం జిల్లాలో 94 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు 49 మంది పోటీలో ఉండడం వల్ల అభ్యర్థికి ఒక ఏజెంటు చొప్పున 49 మంది ఏజెంట్లు హాజరయితే పోలింగ్ కే ంద్రం అసౌకర్యానికి గురికాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందు రోజే పోలింగ్ కేంద్రాలకు అధికారులు వెళ్లి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## చోరీ సొత్తును రికవరీ చేసిన పోలీసులు

### - పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు



**కౌతాళం, మార్చి06, ప్రభాత వార్త ;** మండలంలోని బదినేహాల్ గ్రామంలో ఈనెల 1వ తేదిన గ్రామానికి చెందిన ఫిర్యాది శేఖమ్మ ఇంట్లో చోరీ జరిగింది. మధ్యాహ్నం తోటకి వెళ్లిన తర్వాత ఇంటి తాళం పగలగొట్టి గుర్తు తెలియని దొంగలు దొంగతనం చేశరని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డిదర్యాప్తు చేపట్టారు. దొంగలించిన బదినేహాల్ గ్రామానికి చెందిన ఎరిగేరి రామదాసు(27) అనే వ్యక్తిని సోమవారం పోలీసులు వీరేష్, మధ, శ్రీరాములు ముద్దాయిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు 45 తులాల వెండి, 2 తులాల బంగారు ఆభరణాలను మరియు రూ.10 వేలు దబ్బులను స్వాధీనం చేసుకున్నరు. సదరు వ్యక్తిని రిమాండ్‌కి పంపినట్లు ఎస్ఐ చెప్పెరు. గ్రామాల్లో సుగ్గి లేదా వలసలకు వెళ్తున్న ప్రజలు మీ విలువైన వస్తువులను బ్యాంకులో గానీ, బంధువుల ఇళ్లలోకి కానీ భద్రపరుచుకుని వెళ్లాలని సూచించారు. సొత్తు రికవరీ చేయడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ ప్రభుత్వానికి ఓటుతో సమాధానం చెప్పండి

### - జొన్నగిరి టిడిపి నాయకుడు సంఘాల కృష్ణ



**తుగ్గలి, మార్చి 6,ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఆ గ్రామ టిడిపి నాయకుడు సంఘాల కృష్ణ,ఐటిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. ఎమ్మెల్సీ అభ్యర్థి కరపత్రాలను పంచుతూ టిడిపి ఎమె మ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మీ ప్రథమ ఓటును వేసి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు,బొగ్గుల సుధాకర్,దామ్లా నాయక్,జైచంద్ర,హనుమంతు నాయక్,లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులను గెలిపించాలి

**దేవనకొండ,మార్చి 6,ప్రభాతవార్త :** ఉద్యోగ,ఉపాధ్యాయ,నిరుద్యోగుల సమస్యలపై గళమెత్తి పోరాడే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి,వ్యకాస జిల్లా అధ్యక్షుడు బి వీరశేఖర్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచిలు కోరారు. సోమవారం మండంలోని నల్లచెలిమిల,గుండ్లకొండ, ఎంకె కొట్టాల,తువ్వదొడ్డి గ్రామాల్లో సిపిఐ,సిపిఎం, ప్రజాసంఘాల ఆద్వర్యంలో ఇంటింటికి తిరిగి పట్టభద్రులను,ఉపాధ్యాయులను కలుసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులు పోరాట పటిమ కలిగిన నాయకులు కావున ప్రజా సమస్యల పరిష్కారంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పన కోసం జరిగే ఉద్యమంలో నిరంతరం పోరు చేస్తారని తెలిపారు. కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు,శాఖ కార్యదర్శి బజారి,సహాయ కార్యదర్శి భూపేష్,ప్రజాసంఘాల నాయకులు నరసింహులు,రంగన్న,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ మిడియెడ్ ప్రాక్టికల్స్‌పరీక్షలు



**పగిడ్యాల, మార్చి 6,ప్రభాతవార్త :** 2021-23 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్‌మిడియెట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఈ నెల 3వతేదీ ప్రారంభమై 6వతేదీ ముగిసినట్లు పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. సోమవారం విలేఖరులతో ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ బైపీసి 40మంది, ఎంపిసీ 37మంది విద్యార్థినీలను బ్యాచ్‌కు 20మంది చొప్పున ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు బాట్ని, జ్యూలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్‌జెక్టులకు సంబంధించి 77మందికి విద్యార్థినీలకు ప్రాక్టికల్స్‌పరీక్షలు నిర్వహించడం జరిగిందనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రమైన పగిడ్యాల మాడల్ స్కూల్‌లో చదువుతున్న ఇంటర్‌మిడియెట్ 2021-23 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంపీసి 6మంది, బైపీసి 32మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌పరీక్షలు 3వతేదీ ప్రారంభమై 6వతేదీన ముగిసినట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ది చెప్పాలి



**ఆస్పరి,మార్చి 6,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి వైసిపి పార్టీకి ఓటర్లే తగిన బుద్ది చెప్పాలని ఆలూరు టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పిలుపునిచ్చారు. సోమవారం ఆస్పరిలో టివిఎస్ షోరూంలో మండలంలోని వివిధ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అస్థవ్యస్థంగా మారిందన్నారు. ముఖ్యంగా విద్య,వ్యవసాయం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే వారే కరువయ్యారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారం కాకుండ ఉండాలంటే పట్టభద్రుల చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన అందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. రాష్టానికి పట్టిన శని పోవాలంటే తెదేపా బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించడం ద్వారా విద్యావంతులు చక్కటి సందేశాన్ని ఇవ్వాలన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండ ఓటును ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రఘురెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణయాదవ్,సర్పంచ్ అంజనేయ,ఎంపిటిసిలు నరసన్న,రహంతుల్లా,మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న,రామచంద్రరెడ్డి, మల్లికార్జున,సుదర్శన్,రాజ్‌కుమార్, రఘు,ప్రభాకర్,మహానంది,సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు రూ.10వేలు విరాళం



**ఆదోని రూరల్,మార్చి 6,ప్రభాతవార్త** చిన్న హరివాణం గ్రామ వాల్మీకి నాయకులకు వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కొరకు మాజీ తెదేపా ఇంచార్జ గుడిసె కృష్ణమ్మ రూ.10వేలు విరాళం అందచేశారు. అడిగిన వెంటనే విరాళం అందించిన గుడిసె కృష్ణమ్మకు చిన్నహరివాణం గ్రామ వాల్మీకి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ మల్లికార్జునస్వామి,నాగరాజు,శివరాముడు, రాముడు,హనుమంతు, సీనప్ప, అయ్యప్ప,మూకప్ప, రామాంజి,హనుమంతు, దేవేంద్ర,నాగరాజు,నాగేష్,మల్లేష్,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బురుజుల-మద్దికెర రోడ్డు ప్రారంభం

**మద్దికెర,మార్చి 6,ప్రభాతవార్త :** మద్దికెర నుండి బురుజుల వరకు 8కి.మీల మేర రోడ్డు నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకోనున్నాయి. సోమవారం రోడ్డు ప్రాచీలకు తారు వేసే పనులు ప్రారంభించడం జరిగింది. రెండు,మూడురోజుల్లో ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తవుతాయని ఇరిగేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీదేవి సహకారంతో మండలంలో ఉన్నటువంటి తాగునీరు,రోడ్డు తదితర సమస్యలను తీర్చామని మా ప్రభుత్వం చెప్పిందంటే చేసి చూపిస్తాదని అందరికి తెలిసేలా చేశామన్నారు. ఇక ఒక సమస్య ఒకటే ఉంది ఎక్స్‌ప్రెస్ రైలు మద్దికెరలో నిలుపుదల చేయుటకు కృషి చేస్తున్నామని అది కూడా త్వరలోనే నిర్వహిస్తామన్నారు.

## కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను చట్టసభలకు పంపాలి

**హొళగుంద,మార్చి 6,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకలైన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి చట్టసభలకు పంపాలని హొళగుంద సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారెప్ప,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు మునిస్వామి,జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ,మండల కార్యదర్శి సతీష్‌కుమార్‌లు అన్నారు. సిపిఐ,ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో సోమవారం మండలంలోని హెబ్బటం, పెద్దగోనెహాల్,ఎండి హళ్లి,ఇంగళదహాల్,వందవాగిలి,గజ్జహళ్లి గ్రామాల్లో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో,సచివాలయం,రైతుభరోసా కేంద్రాల్లో విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నేపథ్యం కలిగిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులైన కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర వాలీబాల్ విజేత సూగుర్ I టీం



**దేవనకొండ,మార్చి 6,ప్రభాతవార్త :** మండల కేంద్రం నందు వెలసిన శ్రీ దిగంబర దివానే మూగితాత 38వ ఉరుసు ఉత్సవాలు పురస్కరించుకుని దేవనకొండ వాలీబాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన అంతర్‌రాష్ట్ర వాలీబాల్ పోటీలలో మొదటి విజేతగా సూగుర్ 1టీం నిలిచింది. వాలీబాల్ పోటీలలో 22జట్లు పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో మొదటి విజేతగా సూగుర్ 1టీం,రెండో విజేతగా అనంతపురం జట్టు,మూడవ విజేతగా సూగుర్ 2టీం,నాల్గవ విజేతగా కిట్టు గుంతకల్ గట్టు టీం,ఐదవ విజేతగా దేవనకొండ జట్టు నిలిచింది. పోటీల్లో మొదటి విజేత సూగుర్ 1టీంకు రూ.40,016లు జడ్‌పిటిసి రామకృష్ణ,రెండో బహుమతి రూ.30,016లను దేవనకొండ డిఫెన్స్ సోల్జర్స్,మూడో బహుమతి రూ.20,016లు నీలిధ్రువ తేజ,నాల్గో బహుమతి రూ.10,016లు ఎస్ వెంకటరెడ్డి,ఐదో బహుమతి రూ.8016లు నయారా పెట్రోల్ బంకు యాజమాన్యం వారు అందచేశారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడానికి సహకరించిన దాతలకు,గ్రామపెద్దలకు,గ్రామస్తులకు పేరుపేరున వాలీబాల్ అసోసియేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి



**నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త:** వై.యస్.ఆర్.సి.పి. బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ చిన్నరాజు పిలుపు నిచ్చారు. సోమవారం 1వ వార్డులోని ఏబియం పాలెంలొ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీమ సమగ్రాభివృద్ధి కోసం నిరుద్యోగుల సమస్యలపై మండలిలో గళం విప్పడానికి ప్రత్యక్ష రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన వెన్నపూసను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగనమోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి అందరు మద్దతు ఇవ్వాలని, ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో వాస్తవాలు లేవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ప్రకటించి నిధులు విడుదల చేయాలి

**ఆదోని రూరల్,మార్చి 6,ప్రభాతవార్త :** రాయలసీమలో పెండింగ్‌లో సాగునీటి ప్రాజెక్టులన్నింటికి జాతీయ హోదా ప్రకటించి నిధులు విడుదల చేయాలని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్ డిమాండ్ చేశారు. ఆర్‌సిసి ఆద్వర్యంలో ప్రాజెక్టుల సాధన పాదయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం కరువు,వలసలతో వెనుకబడిన రాయలసీమలో నేటికీ సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కరువు నివారణ కోసం ప్రతిపాదించిన,నిర్మించ తలపెట్టిన,నిధులు లేక నిర్మాణం ఆగిపోయిన ప్రాజెక్టులన్నింటినీ జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నిధులు విడుదల చేయాలని ఆర్‌సిసి మరియు కలిసొచ్చే ప్రజాసంఘాల ఆద్వర్యంలో ఈ నెల 20వ తేదీన పెద్దహరివాణం నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు అలాగే 27వ తేదీన సి బెళగల్ మండలం సంగల నుండి సి బెళగల్ తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రాజెక్టుల సాధన ప్రచార యాత్రలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాదయాత్రకు మద్దతుగా ఏపిడిఏ కన్వీనర్ ఆదినారాయణ,పిఓడబ్ల్యు స్త్రీ విముక్తి రాష్ట్ర అధ్యక్షురాలు సుజ్ఞానమ్మ,ఏఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంగన్నలు పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిసి రాష్ట్ర నాయకులు రవివర్మ,అనిల్,మహేష్,రైతు కూలీ సంఘం నాయకులు సుభాష్,పిఓడబ్ల్యు స్త్రీ విముక్తి నాయకురాలు కళావతి తదితరులు పాల్గొన్నారు.